నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

నేలకొరిగిన పంట..

ఆందోళనలో రైతన్నలు

నవతెలంగాణ-రెంజల్


నేలకొరిగిన వరి పంట

ఇటీవల కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట నేలకోరగడంతో మండల రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది. సమయానికి ఎరువులు వాడడంతో పాటు చీడపీడల నివారణకు అనేక స్ప్రేలు చేసి, చేతికి వచ్చిన పంట నేలపాలైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో పంటలు నేల కొరకడం తో రైతులు చేసేదేమీ లేక పంట చేలల్లో ఉన్న నీటిని తొలగించడం తప్ప వేరే మార్గం లేదని వారు పేర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు మండలంలో పర్యటిస్తూ రైతుల వివరాలను సేకరించి వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందాల చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మరింత అభివృద్ధి కోసమే..కేసీఆర్ పోటీ

- విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కామారెడ్డి నుండి పోటీ చేయాలని తాను స్వయంగా కోరినట్టు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి జరగనున్నట్లు, రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు.



భారీ ర్యాలీ చేపట్టిన సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు

సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- లేకుంటే పాలకులకు ఎన్నికల్లో బుద్ధిచెప్తాం
- పోరాటాలను చులకనగా చూడటం సరికాదు
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్
- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా కార్మికుల పోరుకేక

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నిర్వహిస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం సమ్మె సమస్యలను పరిష్కరించే బదులు యూనియన్ల పైన పోరాడే కార్మిక సంఘాల పైన అబాండాలు వేస్తూ పోరాటాలను చులకన చేస్తూ మాట్లాడటం సరికాదని, మంత్రులు అధికారులు తమ ధోరణిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా జిల్లా కేంద్రంలో గత 21 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వారం రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులతో స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్‌లో బహిరంగ సభను నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమ హాజరై మాట్లాడారు.

వివరాలు మెయిన్‌లో..

గిరిజనుల అభివృద్ధికి సీఎం కృషి

- అందులో భాగంగానే తండాలు జీపీలుగా
- గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్
- ఎమ్మెల్యే బాజిరెడ్డి, ఎమ్మెల్సీ కవితతో కలిసి బంజారాభవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మోపాల్

గిరిజనుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. అందులో భాగంగానే తండాలను సైతం గ్రామపంచాయతీలుగా మార్చారని అన్నారు. మోపాల్ మండల కేంద్రంలోని బోర్గం (పి) వద్ద బంజారా భవన్‌కు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవితతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన సోదరులందరూ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వారి కల ఈరోజు సహకారమైందని ఇది కేవలం కేసీఆర్ కృషి వల్లనే జరిగిందని ఆమె తెలిపారు. అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కూడా కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు దక్కుతుందని అటువంటి మహనీయుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఆమె కొనియాడారు.

ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారు అభ్యున్నతి దేయంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ 10 శాతం రిజర్వేషన్ నంబరు హైదరాబాద్ నడిబొడ్డున గల బంజారా హిల్స్‌లో బంజారా భవన నిర్మాణం మారుమూల తాండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. మనకేం అవసరమో మనం అడగకుండానే చేసిపెట్టే మహనీయుడు అలాగే తెలంగాణ రాష్ట్ర ముందు గిరిజన గురించి ఆలోచించే నాధుడే కరివాయాడని కేవలం ఓట్ల కోసం తప్ప వారి జీవితంలో పరిస్థితి గురించి ఆలోచించే నాధుడే లేడని కేవలం కేసీఆర్ వచ్చిన తర్వాత ఇప్పుడు తండాలను గ్రామపంచాయతీ చేసి అక్కడున్న గిరిజన సోదరులతోటే పరిపాలన అందించే విధంగా చూస్తున్న మహనీయుడు కేసీఆర్ అని ఆమె కొనియాడారు.

ఒకప్పుడు బంజారా హిల్స్ అంటే కేవలం గొప్ప వాళ్ళు ఉండే ప్రదేశం అనుకునే స్థలంలో బంజారా భవన్‌ను నిర్మించారని, గిరిజనులకు అసాధ్యమైన కలను కూడా సుసాధ్యం చేసిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అని అన్నారు.

ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అన్ని తండాలకు కలిపి రోడ్లకు 90 కోట్లు మంజూరు చేశామని, 700 మంది గురుకుల పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. బంజారా వనానికి, మా బంజారా పిల్లల కోసం హాస్టల్ కూడా మంజూరు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్‌ను కోరగా.. సీఎం, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరయ్యే విధంగా జీవో విడుదల చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. తన శ్వాస ఉన్నంతవరకు మీ గిరిజనుల బాగోగులకు ఎటువంటి లోటు లేకుండా చూస్తానని, ఏ అవసరమున్నా మీ ఎమ్మెల్యే ఉన్నాడని, అర్ధరాత్రి తలుపు కొట్టినా మీ కోసం ఉంటానని, మీ సేవకుడినని అన్నారు.

కాంగ్రెస్ భాజపా పార్టీలపై ఆయన దుమ్మెత్తి పోశారు. కర్ణాటక ప్రజలను మోసం చేసినట్టు తెలంగాణ ప్రజలు మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానికంగా ఉన్న ఎంపీకి ఆయన ఘాటుకు పదజాలంతో విమర్శించారు. కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, మోపాల్ జడ్పిటిసి కమల నరేష్, ఎంపీపీ లతా కన్నీరాం, సర్పంచులు శ్రావణ్, పరశురాం, వివిధ మండలాల గిరిజన ఎంపీపీలు, గిరిజన జెడ్పిటిసిలు ఐడిసిఎంఐ చైర్మన్ సాంబార్ మోహన్ వివిధ గిరిజన ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


గిరిజన మహిళలతో నృత్యం చేస్తున్న సత్యవతి రాథోడ్, కవిత

జడ్పీ చైర్మన్‌కు మళ్లీ అవమానం

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుకు మళ్లీ అవమానం ఎదురైంది. ప్రొటోకాల్ ప్రకారం.. అక్కడి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తన పేరు, ఫొటో లేకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి వచ్చి సందాయించి ఇంకెప్పుడు ఇలాంటి తప్పిదం జరగదని ఆయనను సముదాయించారు. ఇంతకుముందు మోపాల్‌లోసైతం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కూడా ఆయన ఫొటో ఏర్పాటు చేయకపోవడం స్థానికుల అభ్యంతరం తెలిపారు. మళ్లీ అదే విధంగా ప్రొటోకాల్ మరవడంతో అధికారుల తీరుపై నాయకులు మండిపడుతున్నారు.

రేపు మోడీ టూర్

జీజీకాలేజీలో బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన బీజేపీ నాయకులు


సభ ఆహ్వాన పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ నగరంలో మంగళవారం ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ ఏర్పాట్లను బీజేపీ నాయకులు ఆదివారం పరిశీలించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బసవ లక్ష్మీనరసయ్య, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు. ఒక్కరోజు సెలవు లేకుండా పనిచేసిన దేశ ప్రధాని మోదీ కోసం 3 తేది నాడు సెలవు తీసుకొని మోదీ సభకి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ముమ్మర ఏర్పాట్లు

నిజామాబాద్ జిల్లాకు విచ్చేయుచున్న భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు, గిరిరాజ్ కళాశాలలో బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 3న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున జరిగే బహిరంగ సభకు తరలివచ్చే ప్రజానీకానికి, ఏ ఒక్కరికి వర్షంలో తడవకుండా రైన్ ప్రూఫ్ టెంట్లను పెద్ద మొత్తంలో ఇప్పటికే 5 ఏర్పాటు చేశారు. అదే పనిగా పగలు రాత్రి తేడా లేకుండా కార్మికులు పనులు కోనసాగుతూనే ఉన్నాయి. ఇంతటి పెద్ద కళాశాల గ్రౌండ్లో ఎక్కడ కూడా బురద తాకకుండా మొత్తం మొరంతో చదును చేసి, వాహనాలు వచ్చేందుకు ప్రత్యేకంగా కాంక్రీట్ మిక్స్ తో కలిపిన రోడ్లను రోడ్డు రోలర్ తో చదును చేస్తూ ట్రాక్టర్లతో మట్టిని పోస్తు ఎక్కడికక్కడ చదును చేయిస్తు ఏర్పాటు ముమ్మరం చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు కోట్లలోనే డబ్బులు వెచ్చించి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. జన సమీకరణ కూడా పెద్ద ఎత్తున కోనసాగే అవకాశాలు ఉన్నాయని బిజేపి నాయకులు అంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

- కూతురును చూసేందుకువెళ్తుండగా ఘటన

నవతెలంగాణ-రామారెడ్డి


ఘటనాస్థలంలో మృతిచెందిన రాజునాయక్

కూతురుని చూడటానికి ఇంటికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో తండ్రి ప్రాణాలు కోల్పోయిన ఘటన మండలంలోని అన్నారం గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని జగదాంబ తండా కు చెందిన సలావత్ రాజు నాయక్ (55), తడకపల్లి లో ఉన్న కూతురును చూడడానికి టీవీఎస్ ఎక్సెల్ పై బయలుదేరగా, అన్నారం గ్రామ శివారులో మాచారెడ్డి నుండి అన్నారం వస్తున్న ప్రయాణికుల ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే రాజు నాయక్ మృతి చెందాడు. ఆటోలో బోల్తపడటంతో అందులో ఉన్న ప్రయాణికులు గాయాలవడంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కూతుర్ని చూసి వద్దామని వెళ్లిన రాజు నాయక్ విగత జీవిగా పడి ఉండటాన్ని చూసిన కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మొదటి భార్య బంగారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులతో అసభ్యంగా మాట్లాడిన ఉపాధ్యాయుల సస్పెన్షన్

- ఆ ఇద్దరు ఉపాధ్యాయుల తీరుతో మానసికంగా ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్



బోధన్ మండలంలోని ఓ మేజర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థినులను కులం పేరుతో అవహేళన చేస్తూ మాట్లాడడం, అసభ్య పదజాలంతో పిలవడం ఘటన గత నాలుగు రోజుల క్రితం వెలుగు చూసింది. దాంతో ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్ళింది. డీఈఓ దుర్గాప్రసాద్ సంబంధిత ఇద్దరు ఉపాధ్యాయులను శుక్రవారం సస్పెండ్ చేసినట్లు తెలిసింది. బాధిత విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలోని జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం బోధించే ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థులను రావే పోవే అంటూ అసభ్యకర పదజాలం ఉపయోగించి మాట్లాడడం, మరో ఉపాధ్యాయుడు విద్యార్థినులను కులం పేరుతో పిలవడం, అవహేళన చేస్తూ మాట్లాడడం చేస్తాడని విద్యార్థులు వీడియోలో ఆరోపించారు. దాంతో తాము మానసికంగా ఇబ్బందులు పడినట్లు విద్యార్థినులు పేర్కొన్నారు. గత నెల రోజులకు పైగా ఆ ఇద్దరు ఉపాధ్యాయుల మాటలతో విద్యార్థులు మానసికంగా ఇబ్బందిపడడం వలన ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు బాధిత విద్యార్థినులు వీడియోలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మాటలతో వేధింపులతో ఇబ్బంది పడిన విద్యార్థులు ఉపాధ్యాయులను ఎదిరించడానికి భయపడ్డారు. దాంతో ఈ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో ఈ సంఘటన వెలుగు చూసింది. ఈ ఘటనపై మండల నోడల్ అధికారి నాగయ్యను విచారణ అధికారిగా నియమించగా విద్యార్థులు ఆరోపణలు చేసిన వీడియో వైరల్ అయి అధికారులకు చేరింది. దాంతో డీఈఓ పాఠశాలలో విచారణకు ఆదేశించడం ఇద్దరు ఉపాధ్యాయుల అసభ్యకరమైన తీరు నిజమని తేలడంతో వారిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. విద్యార్థులకు విద్యా,బుద్ధులు చెప్పవలసిన టీచర్లే ఇలా వక్రబుద్ధితో మాట్లాడడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి
- కల్లూరులో ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి


శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమనిశాసనసభాపతి నియోజకవర్గ శాసనసభ్యులు పరిగె శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని కల్లూరు గ్రామంలో ఆదివారం పోచారం శ్రీనివాస్‌రెడ్డి డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొన్నారు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు, మొదటిగా మోటాడే రెడ్డి సంఘం ప్రారంభోత్సవం చేసిన అనంతరం గ్రామంలో సుమారు 8 కోట్ల పనులతో నిర్మించిన పలు పనులను పోచారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదరాభిమానాలతో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేలు డబల్ బెడ్ రూముల నిర్మాణం చేపట్టామని 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహించామని పేర్కొన్నారు. కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. అనంతరం 60 మందికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు, కార్యక్రమంలో సర్పంచ్ ఓలే లక్ష్మి లింగప్ప, ఎంపీపీ సునీత శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శంకర్ పటేల్, జెడ్పిటిసి కోఆప్షన్ సిరాజుద్దీన్, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏజాస్ ఖాన్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి , హౌసింగ్ డిఇ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు


గురుకులంలో శ్రమదానం

నవతెలంగాణ-సదాశివనగర్

స్వచ్ఛతా హి సేవలో భాగంగా మండలంలోని మర్కల్‌లో గల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి సి. అనిత వాలంటీర్ల సహకారంతో శ్రమదానం నిర్వహించారు. మర్కల్ గ్రామం యందు వీధులను ఊడ్చారు. ప్లాస్టిక్ నివారణకు మర్కల్ గ్రామం యందు విద్యార్థినిలు ప్లాకార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వాడటం వలన జరిగే నష్టాలను గ్రామస్తులకు వివరించి క్లాత్ బాగ్స్‌ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాధిక, వైస్ ప్రిన్సిపాల్ వి. రేణుక, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి సి. అనిత తో పాటు ఎన్ఎస్ఎస్ కమిటీ మెంబెర్ యం. డి.ఆఫ్షా తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా కేసీఆర్

ఎమ్మెల్యే జాజాల సురేందర్


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జాజాల

నవతెలంగాణ-సదాశివనగర్

అభాగ్యులకు అండగా సీఎం కేసీఆర్ ఉంటారని ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు. మండలంలోని పలు బాధత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో తనను పోషించవలసిన కొడుకే కండ్ల ముందు వరద నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు తల్లడిల్లుతున్న ఆ తల్లికి తానే నీకు ఒక కొడుకుగా ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని అలాగే భర్తను కోల్పోయిన ఒక చెల్లికి అన్నలై అండగా ఉంటానని ఉద్వేగ భరితంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కుటుంబాలకు భరోసా నింపారు. ఇటీవల మృతి చెందిన రాములు కుటుంబానికి రెండు లక్షల (2.00 లక్షలు) ఎక్స్‌గ్రేసియా అతని భార్య శారదకు అందజేశారు. అలాగే కొడుకును కోల్పోయిన తల్లిని బాగా చూసుకోవాలని కోడలకి సూచించారు. పిల్లల చదువు విషయంలో తన సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు.

అనంతరం అదే గ్రామంలో ఇటీవలే మరణించిన కట్ట నర్సింలు, ఒకే వారంలో తల్లిని భార్యను కోల్పోయిన కట్ట చిన్న రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల బిఆర్‌యస్ అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, పైడి జనార్ధన్, సాధిక్ అలి, గాదారి అశోక్ రెడ్డి, ఏలేటి భూంరెడ్డి, గైని రమేష్, ఎడ్ల నర్సింలు మర్కంటి బుచ్చన్న రాంరెడ్డి, సంకరి విఠల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

అభంగపట్నం గ్రామాన్ని పరిశీలించిన కలెక్టర్, సిపి


స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్, సీపీ

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని అభంగపట్నం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సిపి సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. గతంలో 2018 ఎన్నికల్లో సమస్యాత్మకంగా రెండు పోలింగ్ బూత్ లను గుర్తించగా ప్రస్తుతం లేకపోవడంతో పరిశీలించేందుకు వచ్చారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ కారణంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయిందని ప్రస్తుతం కేసు రాజీకాగా కొట్టివేశారని అన్నారు. బాధితులతో పాటు గ్రామస్తులను విచారించగా ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఏమీ లేదని గుర్తించామని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓట్లు వేసేందుకు తగిన వాతావరణం ఉందని ఏదైనా సమస్య వస్తే బైండోవర్ లాంటివి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | అక్టోబర్ 02 2023 | www.navatelangana.com

అంకుర్ సీడ్స్ వారి క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-ఆర్మూర్



అంకుర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో ఆదివారం నల్ల పెద్ద మల్లేష్ గారి వ్యవసాయ క్షేత్రంలో అంకుర్ భాస్కర్ హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత ప్రదర్శన నిర్వహించారు. అందులో గోవింద్‌పేట్ సావెల్ గ్రామస్తులు, విత్తన దుకాణదారులు సందర్శించారు. ప్రదర్శనలో రైతులు మాట్లాడుతూ రైతులు మాట్లాడుతూ తాము అధిక అధిక దిగుబడి సాధించామని అంకుర్ భాస్కర్ మొక్కజొన్న కారణమని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కారు దగ్ధం

నవతెలంగాణ-మోర్తాడ్



జాతీయ రహదారి 63 దొనకల్ రోడ్డు సమీపంలో ప్రమాదవశాత్తు కారు దగ్ధమైనట్లు ఎస్సై అనిల్ రెడ్డి ఆదివారం తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆర్మూర్‌కు చెందినవారు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి వస్తున్న సమయంలో జాతీయరహదారిపై కారు నుండి పొగలు రావడంతో పక్కన ఆపి కారులో ఉన్న ముగ్గురు కిందికి దిగారు. కారులోంచి దిగిన కొన్ని క్షణాల్లోకి మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. కారు ఓనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి కారు మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు.

సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-బోధన్

మండలంలోని రాజీవ్ నగర్ తాండా గ్రామంలో గల జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆలయంలో ఎన్నుకున్నారు .నూతన కమిటీ చైర్మెన్ గా నాందేవ్ నాయక్, క్యాషియర్‌గా రామావత్ రవిదాస్ నాయక్, కమిటీ సభ్యులుగా మోహన్, విశ్వనాథ్, గోప్య నాయక్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు సర్పంచ్ రంజనాయక్ నియామక పత్రం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విట్టల్ నాయక్, గ్రామ పెద్దలు సీతారాం , నాణ్య, ఫకీరా నాయక్ పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్‌కు 14 వేల దరఖాస్తులు

- 6 వేలకు పైగా లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత



నవతెలంగాణ-బోధన్ టౌన్

లెర్నింగ్ లైసెన్స్‌కోసం 14వేల దరఖాస్తులు వచ్చాయని బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు శంకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ... బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు యువతీ యువకుల నుండి దరఖాస్తులు తీసుకొవడం ముగిసిందన్నారు. ఇప్పటి వరకూ నియోజక వర్గం మొత్తం దాదాపుగా 14 వేల దరఖాస్తులు వచ్చాయని, అందులో నుండి నేటి వరకు 6 వేలకు పైగా లెర్నింగ్ లైసెన్స్ ఆర్టీవో కార్యాలయంలో నుండి తమవద్దకు వచ్చాయన్నారు. వచ్చిన లెర్నింగ్ లైసెన్స్‌లు ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో వారికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమం దగ్గర ఉండి చూస్తున్న ఎమ్మెల్యే టీమ్ యువ నాయకులు యువజన విభాగం అధ్యక్షులు శంకర్ గౌడ్, కార్మిక విభాగం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, సోషల్ మీడియా సభ్యులు సూర్య వెంకటేష్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రవీణ్ జాదవ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, మహమ్మద్, ఎంపీటీసీ శివకుమార్,లోకం శ్రీనివాస్, బొడు శంకర్ ,ఆశం, అబ్బోల్ల శ్రీకాంత్, రాందాస్, ప్రవీణ్‌కు ఎమ్మెల్యే తరుపున ధన్యవాదాలు తెలిపారు.

జర్నలిస్ట్ కాలనీలో శ్రమదానం

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమంలో భాగంగా 18 వ ఆదివారం సామాజిక భవనం పరిసరాల్లో శ్రమదానం నిర్వహించారు. పిచ్చి మొక్కలను పీకేశారు. పారలతో చెత్తా చెదారాన్ని తొలగించారు. చీపుర్లతో రోడ్లను ఊడ్చారు. జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోసికొండ అశోక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శివరాజ్ కుమార్, అభివృద్ధి కమిటీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, కార్యదర్శి కొంతం రాజు, ఆలయ కార్యదర్శి రాపల్లి సతీష్, సంస్థ ప్రతినిధులు, పురపాలక ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

- ఇందల్ వాయి మండలానికి రానున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్టు ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చిలువెరి దాస్, పులి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎల్లారెడ్డిపల్లి, అమ్రస్ పల్లి, గుట్ట కిందతండా, డోన్కల్, గౌరరం, నల్లవెల్లి, సంస్థాన్ సిర్నపల్లి, గన్నరం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నారని వివరించారు . ఎమ్మెల్యేతోపాటు ధర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి గోవర్ధన్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ పాల్గొంటున్నారని మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా రఘురాం



నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా రఘురాంను ఎన్నుకున్నట్టు ఆదివారం ఆయన తెలిపారు. 30వ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు బీహార్ రాష్ట్రం బెగుసరాయ్ జిల్లాలో జరిగాయి. ఈమహాసభల్లో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేస్తున్న రఘురాం జాతీయ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికయ్యారు. విద్యారంగ సమస్యల పైన 11 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తూ మండల కార్యదర్శి నుంచి జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి, పని చేసి జాతీయ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికయ్యారు.

లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేత

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి మంజూరైన 300 కుట్టు మిషన్లు లబ్దిదారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, హెూంమంత్రి మహమూద్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇంతియాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఆదివారం వేల్పూర్ మండలం లక్కోర గ్రామం ఏఎన్జి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వీటిని అందజేశారు

స్వచ్ఛత.. ప్రతి ఒక్కరి బాధ్యత

భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని అక్టోబర్ 1న, గంట శ్రమదానం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామగ్రామాన ఈకార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధికారుల, ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

- గంటపాటు స్వచ్ఛహీ సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్‌సిటీ :స్వచ్ఛత...ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ ఆఫీస్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ అన్నారు. ఆదివారం "ఏక్ తారిఖ్, ఏక్ ఘంటా ఏక్ సాత్" స్వచ్ఛత హి సేవలో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజ్ ఎన్ ఎస్ఎస్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలో గల దుబ్బా ఏరియాలో శ్రమదానం చేపట్టారు. గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన భారత దేశం నిర్మాణంలో స్వచ్ఛతా మాసోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు.

నిజామాబాద్‌సిటీ :శివాజి నగర్‌లోని ఐటిఐ పార్కులో ప్రభుత్వ రంగ కెనరా బ్యాంక్ నిజామాబాద్ రీజినల్ ఆఫీసు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ నిర్వహించారు.కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ బి.శ్రీనివాస్, డివిజనల్ మెనేజర్ నికింజు కుమార్ కుజుర్, శివాజినగర్ బ్రాంచ్ చీఫ్ మెనేజర్ తనీష్ సాధన, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలింటీర్లు దుబ్బ ఏరియాలో యూనిట్లుగా విడిపోయి శ్రమదానం చేశారు.

రెంజల్:మండలంలోని ఆదర్శ పాఠశాలలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ నాగరాజు స్వచ్ఛహీ సేవాలో భాగంగా శ్రమదానాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి, విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో సూపరిండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించగా గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు.



ఎడపల్లి : మాట్లాడుతున్న ఉపసర్పంచ్ శ్రీనివాస్

బాల్కొండ:కిసాన్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రమదాన, విద్యార్థులతో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. సర్పంచ్ మానేటి తులసి-నాగభూషణం, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండలంలోని బషీరాబాద్ గ్రామ శివారులో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి, చెత్త చెదారం ఊడ్చి శుభ్రం చేశారు. తొలగించిన పిచ్చి మొక్కలను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు రాజారాం నగర్ కాలనీలో ఆదివారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించినారు ..ఈ సందర్భంగా ప్రధాన వీధులలో గల చెత్త చే దారాన్ని తొలగించినారు. ఈ కార్యక్రమంలో ఆర్పి సమత, అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఎస్ఎల్ఎఫ్ గణేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



ముప్కాల్ : ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ముప్కాల్:మండల కేంద్రంలోని 'స్త్రీ సమైక్య మహిళ మండలి' కార్యాలయం వద్ద మహిళలతో స్వచ్ఛత కార్యక్రమంపై ఏపీఎం ప్రసాద్ రావ్ అవగాహన కల్పించారు. అనంతరం మహిళలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంట్లో ఉన్న తడి-పొడి చెత్తను వేరు చేస్తూ ఇంటి వద్దకు వచ్చే ట్రాక్టర్ ట్రాలీలో వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో ప్రసాద్ రావ్, వీవోఏలు పాల్గొన్నారు..

బోధన్:సాలురా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సవిత ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవాలో భాగంగా చెత్త చెదారం తొలగిస్తూ శుభ్రం చేశారు. అలాగే బస్టాండ్ ప్రాంతంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తాచెదరాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ డైరెక్టర్ రాజా గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్ కలీం, గ్రామస్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయి ఆదర్శ మహిళ మండలి ఆధ్వర్యంలో..

బోధన్ పట్టణంలోని రాకాసి పేటలో సాయి ఆదర్శ మహిళా మండలి ఆధ్వర్యంలో న్యాయ సేవాధికార సంస్థ కోఆర్డినేటర్ పద్మాసింగ్ కాలనీలోని మహిళలతో కలిసి చెత్తాచెదరాన్ని తొలగించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దాంతో అంటువ్యాధుల నుండి రక్షించుకోవచ్చని ఆమె సూచించారు.

ఎడపల్లి:మండలకేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేసినట్టు తెలిపారు. బాలికలు కేవలం చదువుకే అంకితం కాకుండా ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు క్రీడా రంగాలలో నైపుణ్యం సాధించి మంచి పేరు తీసుకురావాలని ఉపసర్పంచ్ అన్నారు. గ్రంథాలయ భవనం పనులు పూర్తి ప్రారంభమైన తర్వాత పోటి పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు దినపత్రికలు, అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి, ఉపాధ్యాయులు నాగలక్ష్మి మాధురి, రేణుక, గౌతమి, బాబు కిరణ్ ,రాజు శంకర్ గౌడ్ు సామాజిక సేవా కార్యకర్త న్యావనంది రాజ్ కుమార్, బాలికలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ఏకే తులసి అంగన్వాడి కేంద్రంలో అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు.



బాల్కొండలో..



బోధన్‌లో..



నిజామాబాద్‌సిటీ : కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ..

ఎమ్మెల్సీ కవితకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం

- రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యంపై ఉపన్యాసంకోసం
- బ్రిడ్జి ఇండియా నుండి ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యంపై లండన్‌లో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక సమావేశంలో కీలకోపన్యాసం చేయాల్సిందిగా పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జి ఇండియా కవితను ఆహ్వానించింది. పార్లమెంట్లో పాస్ చేసిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేసిన సందర్భంగా లండన్ లో అక్టోబర్ 6న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బ్రిడ్జి ఇండియా తెలిపింది. రాజకీయాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియలు, మహిళల భాగస్వామ్యం పెరగడానికి ఎమ్మెల్సీ కవిత విశేషంగా కృషి చేశారని, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం అనేక ఆందోళన కార్యక్రమాలను చేపట్టారని బ్రిడ్జి ఇండియా సంస్థ పేర్కొంది. ఈ క్రమంలో మహిళా బిల్లు కోసం వివిధ రాజకీయ పార్టీల మద్దతును కూడబెట్టడంలో కీలక పాత్ర పోషించారని కూడా వివరించింది. ఇలా పలు రకాల కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా మహిళల బిల్లుపై చర్చకు రేకెత్తించారని కవితను ప్రశంసించింది ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్లో సుమారు 6000 మందితో ధర్నా నిర్వహించారని ఈ ధర్నా కార్యక్రమానికి ఏకంగా 18 పార్టీలకు చెందిన లీడర్లు హాజరైన తమ మద్దతు ప్రకటించారని బ్రిడ్జి ఇండియా తెలిపింది. మహిళా రిజర్వేషన్ ఆవశ్యకతపై ఢిల్లీలో భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో 13 రాజకీయ పార్టీలతో పాటు, మహిళా, విద్యార్థి, రైతు సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు. ఇంత కృషి చేసిన ఎమ్మెల్సీ కవిత చేత సమావేశంలో కీలకోపన్యాసం చేపించేందుకు నిర్ణయించామని పేర్కొంది

కవితను కలసిన చందూర్ మండల నాయకులు



కవితతో మండల నాయకులు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గం వైపు మమ్మద్‌నగర్‌కు వెళ్తున్న ఎమ్మెల్సీ కవితను చందూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ స్థానిక నాయుకులు, మాజీ ఎంపీటీసీ సాయిలు మర్యాద పూర్వకంగా కలసిన కృతజ్ఞతలు తెలినారు. ప్రజల వద్దకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడప గడపకు తీసుకెళ్లాలని ఆమె చూచించారు. కార్యక్రమంలో ఘనపూర్ మాజీ ఉప సర్పంచ్ సాయగొండ, దాసరి రవి, భవాని పేట్ బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోడీ

బిజెపి నాయకులు పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాలో ఎన్నో సంవత్సరాల రైతుల కలను ప్రధాని మోడీ నెరవేర్చినాడని బిజెపి నియోజకవర్గ నాయకులు పైడి రాకేష్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బహిరంగ సభలో ప్రధాన మంత్రి పసుపు బోర్డును ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించడంతో ఆదివారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టపాసులు కాల్చి పసుపు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని, ముఖ్య మంత్రి కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని అన్నారు. మండలంలోని ఇస్సా పెల్లిలో పసుపు రైతుల పేరిట గతంలో జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి వి నరసింహ రెడ్డి, కంచెట్టి గంగాధర్, ధ్యా గా ఉదయ్,, జెస్సు అనిల్ కుమార్, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



పసుపు చల్లుకుంటూ సంబరాలు చేసుకుంటున్న నాయకులు

టవర్ ఎక్కి యువకుడి హల్ చల్

మద్యం మత్తులో ఘటన

నవతెలంగాణ-బోధన్‌టౌన్

కరెంట్ టవర్ ఎక్కి ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. ఈ ఘటన బోధన్ పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మద్యం మత్తులో కరెంట్ టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన భార్యను అక్కడికి పిలిపించారు. అనంతరం అఫ్రోజ్‌ను బుజ్జగించి కిందికిదించారు.

ఎన్నికల దృష్ట్యా

ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు



త్రివేణి సంగమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ, అధికారులు

- కలెక్టర్ రాజీవ్ హనుమంతు, సీపీ సత్యనారాయణ
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన
- అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ గుండా ముమ్మర తనిఖీలు చేపడతాం

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమాన్ని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు, సి ప సత్యనారాయణ, ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సరిహద్దు ప్రాంతాలలో నాలుగు శాఖలతో చెక్పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు జిల్లాస్థాయి అధికారులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, అధికారులు ఆకస్మిక తనిఖీలు జరుపుతారని ఆయన స్పష్టం చేశారు. సమస్యాత్మకంగా నున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులతో పటిష్టమైన తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ గుండా ముమ్మర తనిఖీలు చేపడతామని తెలిపారు. దీనికి ఆయా శాఖల ప్రజల సహాయ సహకారాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, కందకుర్తి సర్పంచ్ మీర్జా కలీం బేగ్, తాసిల్దార్ రామచందర్, స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్, నవీపేట ఎస్సై యాదగిరి గౌడ్, ఎడపల్లి ఎస్సై విక్రం, ఎమ్మార్ఐ సంతోషలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

గ్రామ సభలు


సమావేశమైన గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పలు గ్రామాల్లో ఉపాది హామీ పై ఆదివారం సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఉపాది హామీ పనులను సామాజిక తనిఖీ బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాయి. గ్రామ సభలో చేసిన పనులు తనిఖీ బృందాలు చదివి వినిపించాయి. మండలం లోని మల్లాపేట్, దగ్గి తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుందరమ్మ , బాలకిషన్ ఏపిఓ మధు టీ.ఏ కైలాష్, నారాయణ, పీల్డ్ అసిస్టెంట్ మంచాల రమేష్,కార్యదర్శులు రెడ్డి జగన్, రాధ ,మాజీ ఎం.పి.టి.సి ప్రబాకర్ మంచాల సాయిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాన్వాయ్ అడ్డగింత

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేబల్లూర్ జీపీ గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఆదివారం వచ్చిన ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కాన్వయ్‌ను అడ్డుకునేందుకు పలువురు యువకులు యత్నించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కారులో నుంచి దిగి వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ మాఊరు -మనబడి ప్రోగ్రాంలో 80 లక్షల వ్యయంతో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. మూడేండ్ల క్రితం నిర్మించిన రైతు వేదికను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో జుక్కల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను, రైతుల సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహనంద,ఎంపిపి యశోదా, బీఆర్ఎస్ నాయకులు మాదారావ్ దేశాయి,రాజుపటేల్, నీలుపటేల్, శివరాజ్ దేశాయి , అదికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

కామారెడ్డి ప్రజలు మానవతా హృదయం కలవారని, ఏ సమయంలోనైనా రక్తదానానికి ముందుకురావడం ముదావహమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలలో రక్తదానం పై మీడియా ద్వారా విస్తృత అవగాహన కలిగిస్తున్న జర్నలిస్టులకు, అత్యధికసార్లు రక్తదానం చేసిన వారికి ఆదివారం కర్షక బీ.ఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల,మత తారతమ్యం లేకుండా ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైనా ప్రతి మూడు మా సాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం చేయడం వల్ల బలహీనులు కారని, గుండె జబ్బులు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులు కూడా దరిచేరవ ని ఆరోగ్య సంస్థ తెలిపిందని కలెక్టర్ అన్నారు. ఆపద సమయంలో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వాలి... ఇప్పించుటకు ప్రోత్సహించాలని చెప్పారు. తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు పక్షం రోజులకు ఒకసారి రక్తం ఎక్కించవలసి ఉంటుందని, వారికి ప్రాణాలు కాపాడుకోగలుగుతున్నామని అన్నారు. డెంగ్యూ వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతుంటాయని, ఆరోగ్యవంతులైన నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోరి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతల సమూహం ఫౌండర్ బాలు మాట్లాడుతూ 2007లో ఈ స్వచ్ఛంద సంస్థను స్థాపించి 15 సంవత్సరాలలో 16 వేల యూనిట్ల రక్తం సేకరించి ఎందరికో ప్రాణదానం చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో రక్తం లభించక చనిపోయిన వారి సంఖ్య సింగల్ డిజిట్లో ఉందని అన్ని సున్నా శాతం తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జర్నలిస్టులను, రక్తదాతలను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రక్తదాతల సమూహం అధ్యక్షులు వీర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్,కిరణ్, సలహాదారుడు రమణ, శ్రీకాంత్ రెడ్డి, నిశాంతి రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

నేడు బీఆర్ఎస్ ర్యాలీ

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) మహార్యాలీ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్నూర్ మండలంలోని పెద్దఎక్లారా గేటు వద్ద ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు సిండే, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, కామారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులు శోభ దఫేదర్ రాజు హాజరవుతున్నందున స్వాగత కార్యక్రమానికి మద్నూర్ డోంగ్లి మండలాల నుండి ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చి స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు.

త్వరలో బీఎస్పీ బహిరంగ సభ


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా బోధన్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారని ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ గైని గంగాధర్ అన్నారు. ఆదివారం ఆచన్ పల్లి లోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బోధన్ పట్టణంలో 20,000 వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని,ఆ మహా సభకు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలలో భాగంగా బోధన్ శాసనసభ్యులుగా బీఎస్పీ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నాయకుల ప్రలోభాలకు గురికాకుండా కార్యకర్తలు సంఘటితంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బోధన్ అసెంబ్లీ ఇన్చార్జ్ సింగడి పాండు, శంకర్, రామకృష్ణ, సుభాష్, యూసుఫ్, స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

21వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారంతో 21వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల గోడు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను ఎట్టి పరిస్థితులను విరివింపజేసేది లేదని స్పష్టంచేశారు.

జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్‌కు సన్మానం


ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న లెక్చరర్‌లు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆదివారం నరేందర్ బాధ్యతలు చేపట్టారు. దీంతో కళాశాల లెక్చరర్ల బృందం ఆయనను సన్మానించారు. అంతకుముందు పని చేసిన ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి బదిలీపై బాన్సువాడకు వెళ్లారు. బిచ్కుందలో పని చేస్తున్న నరేందర్ బదిలీపై లింగంపేట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా లెక్చరర్‌లు నాగులం, రాజయ్య సన్మానించారు.

రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్‌లు


రక్షణ లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కల్వరాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లకు కనీస రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. వర్షం కురుస్తే చుట్టూ నీరు చేరుతుంది. ఆ స్తంభాలపైన రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల బుడ్డీలు బిగించారు. ప్రతి రోజు అక్కడ గేదెల మంద సంచరిస్తు ఉంటుంది. దాని సమీపంలోనే పల్లెదవఖానా, అంగన్‌వాడీ సెంటర్‌తో పాటు స్కూల్, జీపీ భవనం తదితర కార్యాలయాలు ఉన్నాయి. ప్రమాదం జరిగేకంటే ముందే మేల్కొని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వితంతు పింఛను పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఆదివారం వితంతువులకు పింఛను పంపిణీ చేసినట్టు గ్రామ సర్పంచ్ మమతా వివేకానంద తెలిపారు. గ్రామానికి చెందిన బిట్ల మనేవ్వ భర్త ఇటీవల మరణించడంతో ఎమ్మెల్యే సహకారంతో పింఛన్ మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరిపల్లి లక్ష్మణ్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నాస్కంటి చిన్న కాంతం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో ఆదివారం మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు సందర్భంగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. కొత్వాల్ గల్లి నుండి మొదలుకొని పెద్ద మసీద్ నుండి ప్రధాన వీధుల గుండా బస్టాండ్ ప్రాంతంలోని కొత్త మసీదు వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం పెద్ద మసీదు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మదర్స నిర్వాహకులు అబుల్ హసన్ రిజ్వి మాట్లాడుతూ ప్రేమ,సహనం,శాంతి, సామరస్యాలను బోధించిన శాంతమూర్తి మహమ్మద్ ప్రవక్త ఆయన అన్నారు. అనంతరం మైనార్టీ సోదరులకు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది రాష్ట్ర జలమండలి సభ్యులు మమ్మద్ మోహినమ్మద్ ఖాద్రి భోజనం ఏర్పాటు చేశారు. ఆయనకు మజీద్ కమిటీ సభ్యులు మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్ద కొడపగల్ మండలంలోని పెద్దకొడప్ గల్‌లో నూతన గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం, వడ్లం గ్రామంలో మన ఊరు మన బడిలో భాగంగా నిర్మించిన పాఠశాల భవనం, కాటేపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ, పెద్ద దేవీ సింగ్ తండా నుండి బురుపల్లి గ్రామానికి రోడ్డు శంకుస్థాపన చేసేందుకు జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే సోమవారం రానున్నట్టు ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమనికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన సూచించారు.

అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరించొద్దు

- **అర్హులకే డబుల్ ఇండ్లు కేటాయించాలి : బీఎల్‌పీ**

నవతెలంగాణ-తాడ్వాయి

అధికారులు.. అధికార పార్టీల తొత్తులుగా వ్యవహరించడం తగదని, అర్హులకే డబుల్ బెడ్ రూంఇండ్లు కేటాయించాలని బీఎల్‌పీ నాయకులు ఎస్. సిద్ధిరాములు డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు వడ్ల సాయికృష్ణపై పోలీసులతో దాడి చేయించిన రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను ఆదివారం పరామర్శించారు. ఒకవైపు ఆర్డీవో మంగళవారం వరకు నిజమైన లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇస్తామని హామీ ఇస్తే స్థానిక రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నేతలతో లాలుచిపడి ఆదివారం ఉదయం 7 గుంటల సమయంలో పోలీసులతో వచ్చి బలవంతంగా తాళాలు పగులగొట్టి అడ్డుకున్న బిఎల్ పి నాయకులు వడ్ల సాయి కృష్ణ పై దాడి చేయడం వల్ల ఆయన స్పృహ కోల్పోయారని ఆయన్ను అంబులెన్స్ లో హాస్పిటల్ తరలించినట్లు సిద్దిరాములు తెలిపారు. దాడిచేయించిన అధికారులపై చర్యలు తీసుకొని, అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండుల కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముద్రకోల ఆందజనేయులు, మహిళా సంఘము జిల్లా అధ్యక్షురాలు గంగామణిచ నాయకులు మాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


నాయకుడితో మాట్లాడుతున్న సిద్దిరాములు

దళితులందరికీ దళితబంధు అందాలి

- **బీఎస్పీ**

నవతెలంగాణ-మద్నూర్

దళిత కుటుంబాలన్నింటికీ దళిత బంధు అందే వరకు ఆందోళనలు నిర్వహించాలని బీఎస్పీ పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. డోంగ్లి మండలంలోని గ్రామ దళితులు వాడి గ్రామ దళితులు దళిత బంధు పథకం ప్రతి ఒక్కరికి అందజేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు వారం రోజులుగా పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడుతుండగా.. ఆదివారం బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు పట్టించుకోకుంటే దళిత బంధు అమలు కోసం ఎమ్మెల్యే నిలదీయాలని సూచించారు. దళిత బంధు పథకం ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ఇష్టానుసారంగా కొందరికి మాత్రమే అమలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నాయకులు సాయిలు, గంగారం తూకారాం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

పల్లెల్లో స్వచ్ఛ పనులు

- **పరిశుభ్రత కార్యక్రమాలు**
- **శ్రమదానం లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు**

నవతెలంగాణ-పిట్లం

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన రోడ్లు, కాలనీలు, కూడళ్లలను శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేపట్టారు. పిట్లం మండలంలోని కంబాపూర్ , కోమటి చెరువు తాండ, బోల్లపల్లి గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.

రామారెడ్డి: మండలంలోని పోసానిపేట, రామారెడ్డి లో స్వచ్ఛభారత్ లో భాగంగా రిసరాలను శుభ్రం చేశారు. పోసానిపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సర్పంచ్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, రామారెడ్డిలో ఐకెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు.

తాడ్వాయి:తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాల్లో గాంధీ జయంతి సందర్భంగా గంటపాటు శ్రమదానం నిర్వహించి పరిశుభ్రతా చర్యలు తీసుకున్నారు. ాడ్వాయి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ బండారి సంజీవులు ఆధ్వర్యంలో ఎస్సై ఆంజనేయులు మండల పరిషత్ సిబ్బంది శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


పిట్లంలో రోడ్లను ఊడుస్తూ..

నిజామాబాద్:శివాజినగర్‌లోని ఐటిఐ పార్కులో స్వచ్ఛతాహీ సేవాలో భాగంగా కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ బి.శ్రీనివాస్, డివిజనల్ మెనేజర్ నికింజు కుమార్ కుజుర్, శివాజినగర్ బ్రాంచ్ చీఫ్ మెనేజర్ తనీష్, సాధన కెనరా బాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండ మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల నందు శ్రమదానం ఎంపిపి కానుగంటి శారద జడ్పిటిసి తిర్మల్ గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

లింగంపేట్:లింగంపేట్ మండల గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని కస్తూరిభా గురుకుల పాఠశాలలో రామాలయంలో పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని గ్రామ తొలగించారు.


పెద్దకొడప్‌గల్‌లో.

సదాశివనగర్:మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతాహీ సేవలో భాగంగ రోడ్లను, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.

జుక్కల్:జుక్కల్ మండలంలోని బస్వాపూర్ సర్పంచ్ రవిపటేల్, పెద్ద ఎడ్గి సర్పంచ్ వినోద్ మరియు 28 జీపీలలో స్వచ్ఛా భారత్ కార్య క్రమంలో భాగంగా రోడ్లను ఊడ్చి మురికి కాలువల వద్ద ఉన్న చెత్త చేదారాన్ని తొలగించారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంతో పాటు, బేగంపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో బిజెపి అభ్యర్థులు డాక్టర్ గాజుల బుచ్చన్న, రేవన్ పాల్గొన్నారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులతో కలిసి స్వచ్ఛ బారత్ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్తీకల్లును అరికట్టాలి

- **కల్లుసీసా ధర పెంచొద్దని గ్రామస్తులు ఆందోళన**

నవతెలంగాణ-మద్నూర్

కల్తీ కల్లును అరికట్టాలని, కల్లు సీసాలను పరిశుభ్రంగా కడగాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కల్లు సీసా ధరను పెంచొద్దని కోరారు. ఒకటో తేదీ నుంచి కల్లు సీసా ధరను రూ. 10 నుంచి 15 రూపాయలకు పెంచుతున్నట్టు కల్లు ముస్తేదారులు తెలపడంతో మద్నూర్ మండల కేంద్రంలో పలువురు ఆదివారం నిరసన చేపట్టారు. కల్లులో కల్తీ, కడుగని సీసాలతో ప్రజల ప్రాణాలతో కళ్ళు ముస్తేదారులు చెలగాటమాడుతున్నారని ఆరోపించారు, చెట్ల కళ్ళు కాకుండా కల్తీకల్లు అమ్ముతూ పది రూపాయల సీసాను 15 రూపాయలకు పెంచడం సరైంది కాదని 10 రూపాయలు మాత్రమే అమ్మాలని గ్రామస్తులంతా డిమాండ్ చేశారు. మద్నూరులో కల్లు అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ ఏనాడు కూడా తనిఖీలు చేపట్టడం లేదని కడగని సిసలు కల్తీకల్లు పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

తపాల శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ కోసం ఎగ్జామ్

- **ప్రతిభ కనబరిచిన వారికి 6000 అందజేత**

నవతెలంగాణ-మద్నూర్


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

దీన్ దయాల్ స్పర్శ యోజన పథకం కింద తపాల శాఖ ప్రతి సంవత్సరం ఫిలాటాలి స్కాలర్షిప్ ఎగ్జామ్ నిర్వహించే పథకంలో భాగంగా అక్టోబర్ 1న మద్నూర్ మండల కేంద్రంలోని కార్మెల్ ప్రైవేట్ హైస్కూల్లో ఆదివారం నాడు తపాల శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ పరీక్షలకు 6 7 8 9 తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతి తరగతి నుండి పదిమంది ఉత్తమ కనబరిచిన వారికి 6 వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్ అందించనున్నట్టు బోధన్ సబ్ డివిజన్ పోస్టు అధికారి వేణు తెలిపారు. ఈ విధంగా దాదాపు 40 మందికి స్కాలర్షిప్ అందించనున్నట్టు తెలిపారు.

పోసానిపేట్ సబ్‌స్టేషన్‌కు 33/11 కేవీ విద్యుత్ లైన్ మంజూరు

నవతెలంగాణ-రామారెడ్డి

పోసానిపేట సబ్‌స్టేషన్ పరిధి గల ఆరు గ్రామాలకు విద్యుత్ సబ్ స్టేషన్ లో బ్రేక్ డౌన్ అయినప్పుడు విద్యుత్ అంతరాయం కలుగుతుండడంతో ఎంపీపీ దశరథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సురేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో, మద్దికుంట సబ్ స్టేషన్ నుండి రామారెడ్డి సబ్ స్టేషన్ వరకు గల 33/11 కేవీ విద్యుత్ లైన్ నుండి పోసానిపేట వరకు మరో విద్యుత్ లైన్ మంజూరు చేసినట్లు ఎంపీపీ దశరథ్ రెడ్డి ఆదివారం తెలిపారు. దీనితో సబ్ స్టేషన్ పరిధిలో గల గిద్ద, ఉప్పల్వాయి, మోషన్ పూర్, రంగంపేట, గూగుల్ తాండ తో పాటు పోసానిపేటకు, బ్రేక్ డౌన్ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఉంటుందని, సహకరించిన ఎమ్మెల్యే సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

యువకులకు పోలీసులకు మధ్య డీజే లొల్లి


పోలీసుల, యువకుల మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-భిక్కనూర్

నిమజ్జన శోభాయాత్రలో పోలీసులకు యువకులకు మధ్య డీజే గొడవ చినిగి చినిగి గాలి వానగా మారింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భిక్కనూర్ పట్టణంలో కుమ్మరి గల్లి కాలనీలో ఆదివారం మధ్యాహ్నం ఇద్దరి వ్యక్తులకు మధ్య జరిగిన గొడవ యువకులంతా కలిసి కొట్టుకుని ఘర్షణలకు దారితీసింది. విషయం తెలుసుకున్న పోలీసులు గొడవ జరుగుతున్న స్థలానికి చేరుకొని వినాయక శోభాయాత్రలో ఉన్న డీజే లను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. అనంతరం యువకులు వినాయకులను దారిలోనే ఉంచి ధర్నా చేసి సాయంత్రం కుమ్మరి గల్లి నుండి వినాయకులను తీసుకొచ్చి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మా డీజే లు మాకు కావాలని, డీజే లపై కేసులు ఎలా పెడతారని యువకులు పోలీసులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించగా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంటపాటు పోలీసులకు యువకులకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ సాయికుమార్ గొడవ ప్రాంతానికి చేరుకొని డీజే లపై, గొడవకు కారణమైన వ్యక్తులపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని అవకాశం ఉంటే డీజేలను తీసుకువచ్చి శోభాయాత్రను కొనసాగించుకోవాలని, ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని యువకులకు సూచించడంతో శాంతించారు. అనంతరం యువకులు డీజే లను తీసుకువచ్చి నిమజ్జన శోభాయాత్రను కొనసాగించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలోని బీసీ కాలనీలో జడ్పిటిసి మేక విజయ సంతోష్, సర్పంచ్ బైండ్ల రాజు, ఎంపీటీసీ గంగలత భూమేష్, సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. పార్లమెంటు సభ్యుల నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు పనులు ప్రారంభించినట్లు జడ్పిటిసి మేక విజయ సంతోష్ పేర్కొన్నారు. కూడిన పనులు చేయాలని ఆమె సూచించారు. మండలానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పైన రాజు, ఎంపీటీసీ గంగలత భూమేష్, పాలకవర్గ సభ్యుడు శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మిద్దె శంకర్ గౌడ్, సాయిబాబా, నర్సింలు పాల్గొన్నారు.

దేవాలయ గోవుల వేలం

తెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ మందిరానికి చెందిన గోవులను ఆదివారం వేలం వేశారు. గోవులను కొనుగోలు చేసిన రైతులు సంవత్సరం వరకు వాటిని విక్రయించరాదని తీర్మానం చేసి వేలంపాట నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో హనుమాన్ మందిరానికి సంబంధించిన గోవులతోపాటు, రైతులు తమ గోవులను సైతం వదిలి వేయడంతో రోడ్లపై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. దీంతో గోవులనువేలంపాట ద్వారా రైతులకు అప్పగించామన్నారు. ఆలయ కమిటీ సభ్యుల సూచనల మేరకు వాటిని విక్రయించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి, ఈర్ల రాజు, రంజిత్, లక్ష్మణ్ ,భూమేష్, దినేష్ పాల్గొన్నారు.

వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

మభ్యపెట్టే హామీలతో వచ్చే వారి పట్ల రైతులు,ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో 149 కోట్లతో 3,500 ఎకరాలకు సాగు నీళ్ల అందించే బాల్కొండ, చిట్టాపూర్, సుర్బిర్యాల్ లిఫ్ట్ నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ చిరకాల కోరికను తీర్చుతున్న మంత్రికి రైతులు, గ్రామస్తులు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు మంగళ హారతులతో వచ్చి బొట్టుపెట్టి శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గంలో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గుత్పా లిఫ్ట్, చౌట్‌పల్లి హన్మంతు రెడ్డి, లక్ష్మి లిఫ్ట్ ద్వారా చెరువులు నింపుకుంటున్నామని ఎండాకాలంలో కూడా చెరువులు నిండు కుండలా ఉన్నాయని తెలిపారు. 300 కి.మీ కింద నుంచి కాళేశ్వరం నీటిని ఎస్సారెస్పీ కి ఎదురెక్కించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. చిట్టపూర్ లిఫ్ట్ ద్వారా చిట్టాపూర్‌లో 2వేల ఎకరాలు, బాల్కొండలో 1240 ఎకరాలు, శ్రీరాంపూర్‌లో 282 ఎకరాలకు కొత్తగా లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందనుందని అన్నారు. రైతులు పైపులు వేసేందుకు సహకరించాలని కోరారు. ఊర్లల్లకి వచ్చి అబద్దాలు ప్రచారం చేస్తారని, కాంగ్రెస్ వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు రైతులను అరిగోస పెట్టినోళ్లే ఇప్పుడు రైతును ఆదుకుంటామని హామీలు ఇస్తున్నారని వారిని నమ్మితే మళ్ళీ పాత రోజులే, పాత గోసలే అని అన్నారు. వారి మాటలు కాకుండా మీ కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూడాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వనజా గోవర్ధన్ గౌడ్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, కోటపాటి నర్సింహ నాయుడు, ఇరిగేషన్ సీఈ మధుసూదన్ పలువురు ఎస్ఈలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జెడ్పీటీసీ దాసరి లావణ్య వెంకటేష్, ఎంపీపీ యమగంటి లావణ్య లింగాగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.


శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల

నా జీవితం ప్రజలకు అంకితం

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు


పార్టీలో చేరినవారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

నా జీవితం ఆర్మూరు నియోజకవర్గ ప్రజలకే అంకితం' అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని ఆమ్దాపూర్, వల్లభాపూర్, సీ.హెచ్ కొండూర్, వెల్మల్, అయిలాపూర్, అడవి మామిడిపల్లి గ్రామాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు, వివిధ కుల సంఘాల సభ్యులు, పెర్కిట్ పట్టణానికి చెందిన వీడీసీ సభ్యులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తామంతా బీఆర్ ఎస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారిని జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి టీఆర్ ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కడుపులో పెట్టుకొని చూసుకుంటామని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రథసారధి అని, ప్రజలే ఈ ప్రభుత్వానికి వారధి అని పేర్కొన్నారు. 'మీ కడుపులో తల పెట్టి అడుగుతున్న.మీ బిడ్డను మళ్లీ దీవించండి. మొదటిసారి 15వేల ఓట్లతో, రెండోసారి 30వేల ఓట్లతో గెలిపించారు. మూడోసారి 60వేలకు పైగా ఓట్లతో నన్ను గెలిపించండి.జీవితాంతం మీకు జీతగాడిలా పని చేస్తా. హ్యాట్రిక్ విజయంతో సరికొత్త చరిత్ర సృష్టిస్తా అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షరాలుగా మానకొండూరు సంధ్య


నియామక పత్రం అందజేస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షరాలుగా మానకొండూరు సంధ్యను నియమించినట్లు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్యతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి, కోలా వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలనీ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటిలను మహిళలకు చేరువ చేసి పార్టీ విజయనికి కృషి చేయాలనీ, ఆమెకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా గౌడ్, రవికాంత్ రెడ్డి,జిమ్మి రవి, అబ్దుల్ ఫయీమ్, అజ్జు, బట్టు శంకర్, బాలకిషన్, బారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళి


నివాళ్లు అర్పిస్తున్న నాయకులు, రైతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత వ్యవసాయ రంగాన్ని నిలబెట్టిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కు చెరుకు ఉత్పత్తి దారుల సంఘం, ఇందూర్ డిచ్‌పల్లి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య, ఇందూర్ డిచ్ పల్లి ఎఫ్ పిఓ చైర్మన్ యం.నాగయ్య మాట్లాడుతూ దేశంలో తీవ్ర కరువు కాటకాలు వస్తున్న సందర్భంలో ప్రజలకు ఆహార ధాన్యాలు అందించే లక్ష్యంతో అధిక ఉత్పత్తులకోసం కొత్త వరి వంగడాలు విత్తనాలను తయారు చేయడంలో అగ్రగణ్యుడని వారు అన్నారు. ఆహార పంటల ఉత్పత్తికి ఆయన అందించిన శాస్త్ర సాంకేతికతతో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టిన గొప్ప శాస్త్రవేత్త స్వామినాథన్ అని అన్నారు. భారత రైతు నిలబడేందుకు గాను పంటలకు కనీసం మద్దతు ధరలు అందించాలని అనేకసార్లు తన సిఫార్సుల ద్వారా ప్రభుత్వానికి అందించిన స్వామినాదన్ ను రైతాంగం మరువలేదన్నారు. పెట్టుబడిలో 50శాతం అదనంగా కలిపి ధరలు నిర్ణయించాలని ఆయన చేసిన సూచనలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని వాపోయారు. సహకార రంగంలో కొనసాగిన సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం తేరిపించి నడిపించాలని డిమాండ్ చేశారు. సామినాథన్ సిఫార్సుల అమలుకు రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమాలను నిర్మించాలని అవే ఆయన కన్న కళలకు సహకారం చేయడంలో ఆయనకు అర్పించే నిజమైన నివాళిలు అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, డిఎల్డిఎచైర్మన్ రాజలింగం, ఎఫ్ పి ఓ డైరెక్టర్ పెంటయ్యరైతు నాయకులు మల్లయ్య ,సాయినాథ్, జెపి గంగాధర్,ఎల్ శేషి ,పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ నాయకులు జన్నారపు రాజేశ్వర్, సంతోష్, రవీందర్, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాపూర్‌లో ఊరపండుగ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్ పల్లి మండలంలో సికింద్రాపూర్ గ్రామంలో ఆదివారం ఊర పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, మాజీఎంపీపీ మైదం రాజన్న, మండల కో ఆప్షన్ బుల్లెట్ అక్బర్ ఖాన్, సర్పంచ్ గంగామణి గంగాధర్, ఉప సర్పంచ్ సంతోష్, ఎక్స్ ఉప సర్పంచ్ అరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌లతో, ఆశాలతో వెట్టిచాకిరీ ఇంకెన్నాళ్లు..?

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏషాల గంగాధర్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు ఆయాలు, ఆశావర్కర్లతో నిరవధిక సమ్మె శిబిరాలను ఆయన ఆదివారి సందర్శించి మద్దతు తెలిపారు. ఏశాల గంగాధర్, మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల గోవర్ధన్ మాట్లాడుతూ.. టీచర్లు ఆయాలు 20 రోజులుగా నిరవధికా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందిస్తలేదని అన్నారు. ఆశ వర్కర్లు ఆరు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే దాకా వారికి తమ మద్దతు ఉంటుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని, అంగన్‌వాడి టీచర్లకునెలకు 26వేలు, ఆయాకు నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ రూ.10 లక్షలు, ఆయాకు 5లక్షలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం 18వేలు, పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా ఐదు లక్షల ఇవ్వాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వారి కుటుంబానికి అందేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

అర్చకులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

హైదరాబాద్ కమిషనర్ వారి ఆదేశానుసారం ధూప, దీప, నైవేద్యం స్కీం అర్చకులకు వైదిక, స్మార్థ, వైఖాసనం, శైవ, వీరశైవ, చాత్తాద, శ్రీవైష్ణవ, గ్రామదేవత, పాంచారాత్రి, తంత్రసార మొదలగు ఆగమములకు సంబంధించిన శిక్షణా తరగతులు మాధవనగర్ సాయిబాబా దేవాలయంలో సోమవారం నుంచి నిర్వహించనున్నారు. గ్రామ దేవత, వైదిక స్మార్థ పైన ఈనెల 2న వీరశైవ, శైవ అనే అంశం పైన, 3న వైఖాసన, చాత్తద శ్రీ వైష్ణవ, పాంచతంత్ర, తంత్ర సారపైన తరగతులు ఉంటాయని సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిజామాబాద్, మాధవ నగర్ ఈఓ రవీందర్ ఆదివారం తెలిపారు.

యూనివర్సిటీ ప్రభుత్వ కాలేజీల్లో 30శాతం ఖాళీలు సీట్లు మిగులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ కాలేజీల్లో 30శాతం మేర ఖాళీ సీట్లు మిగిలిపోతున్నాయని బడుగు బలైన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో, విద్యా సంస్థల్లో చదవకుండా దూరం అవుతున్నారని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం తెలంగాణ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉన్నత విద్యాసంస్థల ప్రవేశానికి నిర్వహిస్తున్న (ఐ-సెట్, టిఎస్- లా సెట్, టిఎస్- పిజిఎల్ సెట్ , సిపి సెట్) ప్రవేశ పరీక్ష, ప్రవేశ విధానం పై నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం అమలు పరుస్తున్న ప్రవేశ విధానం ద్వారా తెలంగాణలోని ప్రభుత్వ యూనివర్సిటీ ప్రభుత్వ కాలేజీల్లో 30 శాతం ఖాళీ సీట్లు మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ చైర్మన్, సెక్రెటరీ ఈ ప్రస్తుతం ఉన్న విధానాన్ని పున్హ పరిశీలించి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి మిగిలిన సీట్లకు అన్నింటిని భర్తీ చేయడానికి తగిన విధానాన్ని అమలుపరిచలన్నారు. ఒకవేళ ప్రభుత్వ కాలేజీల్లో ప్రభుత్వ యూనివర్సిటీ సీట్లు మిగిలిపోతే భర్తీ అయ్యేవరకు ఒక ప్రవేశ విధానాన్ని అమలుపరచాలని తెలిపారు. లేకపోతే ఆయా కన్వీనర్ల కార్యాలయాలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీకాంత్, ఇంచార్జి శివకుమార్, ప్రధాన కార్యదర్శి సూర్య పాల్గొన్నారు.

దోపిడీ పాలకవర్గాల కుట్రల్ని ఓడిద్దాం

- న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాస్

నవతెలంగాణ-ఆర్మూర్

దేశంలో కులోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న దోపిడి పాలకవర్గాల కుట్రల్ని ఓడించి కుల మతసామరస్యాన్ని కాపాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. సత్యశోధక సంస్థ 150వ. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కుల నిర్మూలన చైతన్య కార్యక్రమాన్ని పట్టణంలోని మామిడిపల్లి ఆదర్శనగర్ లో సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ దేశ ప్రజల్ని కులం పేరుతో విభజించి దోపిడి పాలకవర్గాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన అన్నారు. వర్ణ వ్యవస్థను కుల వ్యవస్థగా రూపొందించి అగ్రవర్ణాలు అంటరానితనం, కులవివక్షత పాటించడంతో దళిత బహుజనలు అవస్థలు పడుతున్నారని, అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం చేపట్టిన తర్వాత తన వైఫల్యాలను కప్పి పెట్టడానికి కుల, మతాలను అస్త్రంగా వాడుకొని, రాజ్యాంగంలో పేర్కొన్న లౌకికత్వాన్ని పాతరేస్తోందని ఆయన తెలిపారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్, పెరియర్ రామస్వామి కుల వివక్షతకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాల వల్ల అనేక సామాజిక మార్పులు సంభవించాయని, దళిత బహుజనులలో చైతన్యం వచ్చిందని గుర్తు చేశారు. శ్రమ దోపిడికి రక్షక కవచంగా ఉపయోగ పడుతున్న కుల, మతం ఉన్మాదాలను ఎండగట్టి, మానవత్వంతో సమానత్వం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు విద్యా సంస్థలలో కుల నిర్మూలన చైతన్యాన్ని పెంచే పాఠ్యాంశాలను బోధించాలని, కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, కులం పేరుతో దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పార్టీ నాయకులు రవి, సురేష్ బాబు, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ వెంకటేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు భానుచందర్, గోపి,ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మమ్మదక్క, గంగక్క, ఐఎఫ్టియు నాయకులు మగ్ధం పటేల్, శివకుమార్, రాజేశ్వర్, అలీమ్ భాయ్, కాజా, కరీం పాల్గొన్నారు.

పడగల్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పడగల్ విశ్వబ్రాహ్మణ సంఘం, నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వొద్దాజీ లక్ష్మి నారాయణ, క్యాషియర్‌గా మంచిర్యాల రమణ బాధ్యతలు తీసుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులుగా తుమ్మల రాజేందర్, మందం విట్టల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. సంఘాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చరణ్‌పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నాం

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా

నవతెలంగాణ-ఆర్మూర్

కామ్రేడ్ చరణ్ పై చర్ల పోలీస్‌ల అక్రమ కేసు, అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని, మావోయిస్టు పేరుతో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ ను చర్ల పోలీసులు జైలుకు పంపడానికి, అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బి దేవారం, సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ లు అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ..ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భద్రాచలం డివిజన్ కార్యదర్శి చరణ్ గొత్తికోయల పోడు పట్టాలు, సమస్యలపై సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భద్రాచలంలో ఐటిడిఏ ఎదుట జరగనున్న కార్యక్రమానికి ప్రచార నిమిత్తం చర్ల మండలంలోని బూరుగుపాడు వలస ఆదివాసి గ్రామానికి వెళ్ళగా పోలీసులు అరెస్టు చేసి మావోయిస్టు గా ముద్ర వేసి అక్రమంగా ఖమ్మం జైలుకు పంపించడం దుర్మార్గమని అన్నారు. కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీసులే తెచ్చిపె ట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైల్ కు పంపించారని అన్నారు. కొండా చరణ్ మావోయిస్టుఅని ఉపా చట్టం కింద, 120ఎ కింద కేసు మోపడం భద్రాద్రి పోలీసుల అక్రమ వ్యవహారాలకు నిదర్శనం అని అన్నారు. చరణ్ ఇటీవల వరద బాధితుల సమస్యలపై, చర్ల మండలం సమస్య ల పై, ఇసుక మాఫియాపై పోరాటాలు జరిపారని తెలిపారు. పోలీసులు ఆ కక్ష్య తోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారు. దీనిని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఠాకూర్, ఆకుల గంగన్న రాజన్న గంగన్న ,దుర్గా ప్రసాద్ పద్మ లక్ష్మి వివిధ ప్రజా సంఘాల నాయకులు నిఖిల్ ,అనిల్ నజీర్ ,బోట్ల రాజు, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

మండల మాల మహానాడు కార్యవర్గం ఎన్నిక

- మాల హక్కుల కోసం పోరాడుతాం
- బోధన్ డివిజన్ కార్యదర్శి మాదాస్తు శ్రావణ్ కుమార్


నూతన కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల మహానాడు బోధన్ డివిజన్ అధ్యక్షులు మాదాస్తు శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్ సమక్షంలో మండల మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు డివిజన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ తెలిపారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మచికూరు దేవేందర్, మండల అధ్యక్షులుగా బేకర్ సాయిలు, ఉపాధ్యక్షులుగా సుంకరి సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా కూసంతి ప్రవీణ్, కోశాధికారిగా గుండ శ్రావణ్, సలహాదారులుగా ఇప్పసాయిలు, సుంకర గోపి, మాదస్తు లింగం, సోషల్ మీడియా మండల అధ్యక్షులుగా సుంకరి సుధాకర్ నియామకమైనట్లు చెప్పారు. మాలలకు రావలసిన సంక్షేమ పథకాలకోసం ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్, మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

తైక్వాండో కలర్ బెల్ట్ ప్రదానోత్సవం

నవతెలంగాణ- మోపాల్

జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బిఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలర్ బెల్ట్ ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు తైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు, నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.జిల్లా తైక్వాండో అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటీసి బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. తైక్వాండో క్రీడాకారినులకు వారి ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయుగపడుతోందని, ఈ క్రీడను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ క్రీడకు చైర్మన్ అయిన బస్వా లక్ష్మి నర్సయ్య స్వతహాగా ఈ క్రీడను నేర్చుకొని బ్లాక్ బెల్ట్ సాధించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, గిరిజ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ విజయానంద్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీహరి, సంయుక్త కార్యదర్శులు రమణ, విష్ణు, కోచ్ లు సురేష్, నంద కిషోర్, క్రీడాకారులు, పేరెంట్స్ పాల్గొన్నారు.


బెల్టును ప్రధానం చేస్తున్న పలువురు

2న జిల్లా స్థాయి యోగాసన పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో 12వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను ఈనెల 2న బాల్కొండలోని కేసీఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు యోగ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలు కేటగిరీల వారీగా నిర్వహిస్తారని తెలిపారు. పాల్గొనదలచిన వారు తమ జనన ధ్రువీకరణ పత్రం, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం గంగాధర్ 8074982200, 7013100164 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సామాజిక సేవకుని సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

గాంధీ జయంతి సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంకటేశ్వర కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ గాంధీగా పిలువబడే అబుల్ హసన్‌ను వారు చేసే సేవ పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సాయి కార్తిక్ ,ఫీల్డ్ ఆఫీసర్ సాయి ,అసిస్టెంట్ మేనేజర్ ఆకాష్, క్లర్క్ మనోజ్, పోశెట్టి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటుపట్ల హర్షం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో బహిరంగ సభలో మాట్లాడుతూ.. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం చాలా సంతోషదాయకమైన విషయమని నిజామాబాద్ జిల్లా పసుపు రైతుల సంఘం అధ్యక్షులు పాటుకూరి తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దీని విధి విధానాలు ఎంత తొందరగా ప్రకటించి పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లయితే ఉత్తర తెలంగాణ లో ఎక్కువ పసుపు పంట పండుతుంది కాబట్టి ఇక్కడి ప్రాంత రైతులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. జనవరిలోనే పసుపు దిగుబడులు ప్రారంభం అవుతాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దీనికి ఒక కమిటీని, పసుపు రైతుల తరఫున కూడా కమిటీలో చోటు ఉండేటట్లు చూడాలని, పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.

మోడీ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్‌లో ఈనెల 3 న జరిగే సభను విజయవంతం చేయాలని బీజేపీ రూరల్. ఇంఛార్జి కులచారి దినేష్ పిలుపునిచ్చారు. ఈ సంధ్బంగా మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పసుపు రైతుల కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి మహబూబ్ నగర్ సభలో ప్రకటించి ఇక్కడికి వస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కరింనగర్ మాజీ జెడ్పీ చైర్మెన్ తుల ఉమ. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్.ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్. కొప్పు రాజేందర్. జగడం పోషన్న. జైడిగంగారెడ్డి పాల్గొన్నారు.

దేశంలోనే నెంబర్‌వన్ సెక్యూలర్ లీడర్ కేసీఆర్

- అభివృద్ధి చేసే ప్రశాంత్‌రెడ్డికి మైనార్టీలు మద్దతుగా నిలవాలి
- రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్రంలో కేసీఆర్ పాలన గంగా జమునా తహెజీబ్ ను తలపిస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ సెక్యులర్ లీడర్ కేసీఆర్ అని హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. ముస్లిం అభివృద్ధి కోసం గతంలో ఏ నాయకుడు కూడా కేసీఆర్ లాగా ఆలోచన చేయలేదన్నారు. ముస్లిం బిడ్డకు రాష్ట్ర తొలి డిప్యూటీ సీఎం, రెండో సారి హెూం శాఖ మంత్రి పదవులను ఇచ్చి యావత్ తెలంగాణ ముస్లిం మైనార్టీ ప్రజలను గౌరవించారని అన్నారు. ఆదివారం వేల్పూర్ మండలం లక్కోర గ్రామం ఏఎన్జి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ ముస్లీమ్ మైనారిటీ మజీద్ ల అభివృద్ధి కొరకు రూ.3 కోట్ల నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆయా మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన మైనార్టీ సోదరులను చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. కేసిఆర్ అతి దగ్గరగా ఆయన మదిలో ఉండే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి అని, ప్రశాంత్ రెడ్డి లాంటి మంచి మనసున్న నాయకుడు ఉండటం బాల్కొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు.

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..

ముస్లిం పిల్లలు విద్యలో ప్రపంచంతో పోటీ పడాలనేది కేసిఆర్ గారి ఆకాంక్ష అని, ముస్లిం పిల్లలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, పైలెట్లు, సైంటిస్టులు మేదావులు ఎందుకు కాకూడదనే ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారని అన్నారు. 204 గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థి రూ.1.25లక్షలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. బాల్కొండ, భీంగల్ లో మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు కె.ఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఎప్పుడూ మైనార్టీలకు మద్దతుగా నిలుస్తున్నారని,అభివృద్ధి వైపు నిలిచే కేసిఆర్ గారికి,ప్రశాంత్ రెడ్డి గారికి ముస్లిం సమాజం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, పలువురు ముస్లిం మత పెద్దలు, రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, ఆర్డీవో వినోద్, ఏసిపి జగదీష్ చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రి

మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన


మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఎండీఎం కార్మికులు

నవతెలంగాణ-బోధన్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు వారం రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. బోధన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికులు మోకాళ్ళపై నిలబడి తమ నిరసన చేపట్టారు. ప్రభుత్వం తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఆదుకోవాలని వారు కోరారు. నిరసనలో పుష్ప, ఉమా, లక్ష్మి, శ్యామ్ రావు, ఈశ్వరి, సుభద్ర, నాగరాజ్ అయూబ్, గౌస్ బాయ్ పోషవ్వ, గంగమణి ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఉప్లూర్ రైతుకు ఉత్తమ రైతుగా సన్మానం


రైతును సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్మూర్‌లో వ్యవసాయ దినోత్సవం సందర్భంగా పలువురుని ఉత్తమ రైతుల అవార్డుతో సన్మానించారు. మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన బద్దం తిరుపతిరెడ్డిని కూడా ఉత్తమ రైతుగా ఎంపిక చేసి ఆర్మూర్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డిని లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ అధ్యక్షులు గంగా ప్రకాష్, కోశాధికారి అల్జాపూర్ రాజేష్, క్యాషియర్ కుంటాల నరేందర్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. వ్యవసాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ రైతుల ఎంపిక చేసి సత్కరించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

యాదవులంత ఐక్యంగా ఉండాలి

- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్


అభివాదం చేస్తున్న యాదవసంఘం నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

యాదవులందరు కలిసి కట్టుగా ఐక్యంగా ఉండాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ పంక్షన్ హాల్‌లో మండల అఖిల భారత యాదవ ఆత్మీయ సమ్మేళన మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు రాష్ట్రంలో 18 శాతం ఉన్నారని, యాదవులంత కలిసి కట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చుని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతుందన్నారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, దానిని ప్రతి ఒక్కరు విజయ వంతం చేయాలని తెలిపారు. యాదవులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అఖిలభారత యాదవ కన్వీనర్ బాబురావు యాదవ్, మండల నాయకులు మెడిద గంగాధర్ యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్ యాదవ్, కృష్ణ యాదవ్, గుడల లింగం యాదవ్, రాజామల్లు యాదవ్, నగేష్ యాదవ్, మహేందర్ యాదవ్, రాజు యాదవ్, మండల, జిల్లా నాయకులు, యాదవ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు


కాంగ్రెస్‌లో చేరిన యువకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో ఆదివారం పివిఆర్ భవన్‌లో 20వ వార్డు కి చెందిన సోను, అమీర్, అరిఫ్‌లు వందమంది వారి అనుచరులతో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వినయ్ కుమార్ రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అని అన్నారు.అలాగే సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని అలాగే మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తుందన్నారు. అంతే కాకుండా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కల్పిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద సామాన్య ప్రజలకు 10 లక్షల రూపాయలు ఉచిత వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆర్మూర్ లో గత 10సంవత్సరాలుగా అధికార పార్టీ ఎలాంటి అభివృద్ధి పనులు ఇప్పటివరకు చేయలేదని అన్నారు. ఆర్మూరు లోకల్ క్యాండెట్ ఎమ్మెల్యే కాకపోవడం వల్ల మన సమస్యలు వారికీ ఎం తెలుసు అందుకని ఈసారి లోకల్ క్యాండెట్ గా మి ముందుకు వస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి ప్రచార కమిటీ మెంబర్ కొల వెంకటేష్,ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్,సీనియర్ నాయకులు జిమ్మీ రవి,మజీద్,మహమ్మెద్ అలీ,బట్టు శంకర్,అబ్దుల్ ఫాహీమ్,మీసాల రవి, అబ్దుల్ భారీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు


శంకుస్థాపన చేస్తున్న మంత్రి

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆదివారం శంకుస్థాపనలు నిర్వహించారు. గాండ్లపేట గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి, పాలెం గ్రామంలో 20 లక్షల రూపాయల గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి, పాలెం తిమ్మాపూర్ రోడ్డుపై స్లాబ్ కల్వర్ట్ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా, పాలెం ధర్మవరం బీటీ రోడ్ నిర్మాణానికి ఒక కోటి 20 లక్షల రూపాయల నిధులతో, పాలెం ఎరుగట్ల రోడ్డులో ఎల్లమ్మ దేవాలయం వద్ద మైనర్ బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడంతో వాటికి శంకుస్థాపన నిర్వహించారు. తిమ్మాపూర్ నుండి కమ్మర్పల్లి రోడ్ స్పెషల్ రిపేర్ కు ఒక కోటి 55, తిమ్మాపూర్ నుండి ఉప్పులూరు బీటీ రోడ్డు మరమ్మతులకు ఒక కోటి 75 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. మోర్తాడ్ జాతీయ రహదారి 63 పై ఒక కోటి 48 లక్షల రూపాయల నిధులతో డివైడర్ నిర్మాణానికి, 40 లక్షల రూపాయలు నిధులతో డబుల్ బెడ్ రూమ్ వద్ద కలవాట్నిర్మాణ పనులకు, తక్కువరి వాడా పెద్దవాగు చెక్ డాం వద్ద కాజ్వే ఏర్పాటుకు మూడు కోట్ల 25వేల రూపాయలు నిధులతో శంకుస్థాపన పనులు నిర్వహించారు. మండల కేంద్రంతో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. సుంక్ ట్ గ్రామంలో పలు పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాపతి నిధులు పాల్గొన్నారు.

58వ రోజుకు నిజాం షుగర్స్ కార్మికుల దీక్షలు


దీక్షలో కూర్చున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలో నిజాంషుగర్ కార్మికుల దీక్షలు ఆదివారం నాటికి 58వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వికారుద్దీన్, షరీఫ్ కూర్చున్నారు. వీరికి ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన బకాయిలను చెల్లించాలని కోరారు. తొమ్మిదేళ్లుగా కార్మికులు వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

ఒకే పనికి రెండు శిలాఫలకాలు, శంకుస్థాపనలు

- డమ్మీ ప్రొసీడింగ్‌లతో మోసం
- ఎన్నికల సమయంలో మభ్యపెడుతున్న మంత్రి : కాంగ్రెస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే చర్యలకు బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో తెరతీసారని.. ఒకే పనికి రెండు శిలాఫలకాలు, శంకుస్థాపనలు, డమ్మీ ప్రొసీడింగ్ లతో ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో సింగిల్ విండో గోదాం నిర్మాణం ఒకే పనికి కోసం వేసిన రెండు శిలాఫలకాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఏలేటి గంగాధర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2014 సంవత్సరంలో మొదటిసారి బాల్కొండ ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గెలిచిన అనంతరం గ్రామ రైతుల అవసరాల నిమిత్తం సింగల్ విండో గోదాం నిర్మాణాన్ని రూ.5లక్షలతో చేపట్టి శంకుస్థాపన చేశారన్నారు. అప్పుడు చేపట్టిన పనులు నేటికీ పిల్లర్ల దశలో అసంపూర్తిగా ఉన్నాయన్నారు. 9 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి గోదాం నిర్మాణం పనులు పూర్తి కాలేదని విమర్శించారు. అయితే కొద్ది రోజుల క్రితం గ్రామానికి విచ్చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డి సింగిల్ విండో గోదాం నిర్మాణం కోసం రూ.6 లక్షలు మంజూరు చేస్తున్నానని చెప్పి శంకుస్థాపన చేశారన్నారు. గతంలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన గోదాం నిర్మాణాన్ని పూర్తి చేయకుండా, అదే పనికి మళ్లీ ఆరు లక్షలు ఇస్తున్నానంటూ శంకుస్థాపన చేయడం ఎన్నికల సమయంలో గ్రామస్తులను మోసం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. ఒకే పనికి రెండు సార్లు శంకుస్థాపనలు చేయడం, రెండు శిలాఫలకాలు వేయడం ఇప్పటివరకు ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఎక్కడ చూడలేదు అన్నారు. గతంలో వేసిన శిలాఫలకం శిథిలమై పడిపోయిందే కానీ పనులు పూర్తి కాలేదని విమర్శించారు. 9 సంవత్సరాల నుండి గుర్తుకురాని కుల సంఘాలకు ఎన్నికల సమయంలో ఓట్లు దండుకోవడానికి ప్రొసిడింగ్ లు ఇవ్వడం మోసం చేయడానికేనని, అందుకు గ్రామంలోని గోదాం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇప్పటికైనా అబద్ధపు హామీలతో, డమ్మీ ప్రొసీడింగ్ లతో ప్రజలను మోసగించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామ కాంగ్రెస్ నాయకుల తరఫున డిమాండ్ చేశారు. తక్షణమే కుల సంఘాలకు ఇచ్చిన ప్రొసీడింగ్ ల నిర్మాణం పనులను చేపట్టి మంత్రి ప్రశాంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్, నాయకులు గోపిడి లింగారెడ్డి, ఏనుగు మనోహర్, ఎడ్ల శ్రీకాంత్, బద్దం రవి, కుందేటి శ్రీనివాస్, మహేందర్, మేకల క్రాంతి, రంజిత్, గోపిడి రాజేశ్వర్, సృజన్, ఏనుగు రాజేశ్వర్, సంతోష్, రాజేందర్, మధు, రాకేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


శిలాపలకం పరిశీలిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ టీచర్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

నవతెలంగాణ-బీబీపేట్

బీబీపేట్ మండలంలో అంగన్‌వాడీ టీచర్(73) మృతిచెందారని, ఏండ్లుగా సేవ చేసినా.. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కూడా అందడం లేదని, ఆమె మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఇన్నేళ్ల సేవ చేసినా ఎటువంటి సాయం లేకుండా మిగిలిపోవడం బాధాకరమన్నారు. బీబీపేట్ మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని ఆదివారం సందర్శించి మాట్లాడారు. అనంతరం టీచర్‌లు, ఆయాలతో కలిసి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని అన్నారు. వీళ్ల న్యాయమైన డిమాండ్‌లు అడుతున్నారే తప్ప గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. అంగన్వాడీలతో నానా చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం కొత్త పథకాలు బిఎల్‌వో డ్యూటీలు ఇలా అనేక సేవలను చేయించుకుంటున్నప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకుండా రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం మహిళల ఉద్యోగులసమస్యలు పట్టించుకోని పరిష్కరించాలని లేకపోతే జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవీందర్, అనురాధ, సురేఖ, రాణి, లత, కవిత, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్

టీచర్ల బదిలీల్లో నకిలీ వైద్య పత్రాల సమర్పణపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగరాణ-నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ బదిలీలు-2023 సందర్భంగా నకిలీ మెడికల్ సర్టిఫికెట్స్ సమర్పించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సత్యానంద్, ఓ. రమేష్ డిమాండ్ చేశారు. ఒక ఉపాధ్యాయుడికి న్యూరో సర్జరీ కాకున్నా అయినట్లు నకిలీ మెడికల్ సర్టిఫికెట్ పెట్టారనే విషయమై టీఎస్ యూటీఫ్ కి తెలియగానే ఆ విషయాన్ని డి.ఈ.ఓ. దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషల్ గా పరిశీలన చేయిస్తే ఆ ఉపాధ్యాయుడికి సర్జరీ కాలేదని భవిష్యత్ లో అవసరమని వైద్యులు తేల్చారు. ఇలాంటివి మరికొన్ని ఉండవచ్చు అనే అనుమానం ఉందని అందులో భాగంగా విద్యాశాఖ మరోసారి పరిశీలన కోసం సెప్టెంబర్ 26న ప్రభుత్వ ఆసుపత్రికి ఉపాధ్యాయులను పంపించారు. అప్లై చేసుకున్న అందరికీ మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కొందరు పైరవీ రాయుళ్లు వైద్యులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలియగానే అదేరోజు సాయంత్రం 4:00 గంటలకు టీఎస్ యూటీఫ్, ఎస్.టి.యూ., టీ.పి.టి.ఎఫ్ జిల్లా నాయకులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జి. ఓ. కాపీ లోని అంశాలను వివరించి అర్హులకు మాత్రమే మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితంగా నిబంధనలు పాటిస్తామని చెప్పి ప్రత్యేక చొరవ తీసుకుని నిబంధనలు అమలు చేసిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు సమర్పించిన వారిలో ఉద్దేశ్య పూర్వకంగా తప్పుదోవ పట్టించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఫ్ డిమాండ్ చేశారు.

ప్రతి ఇంట్లో కేసీఆర్ పథకాలు

- ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రతి గ్రామంలో హనుమాన్ ఆలయం ఉన్నట్టు ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహ్మద్ నగర్ మండలగా ఏర్పాటు చేయగా.. తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కవిత ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నారు కనుక హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలని సూచించారు. గత పాలనలో చూస్తే సరైన కరెంటు గాని సరైన స్కూలు గాని సరైన వ్యవస్థ లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంట్‌తో పాటు ప్రతి రంగంలో.. అందరి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇది ఎలక్షన్ టైం కాబట్టి మిగతా పార్టీ వాళ్లు వచ్చి మీకు మాయం మాటలు చెప్తారని వారి మాటలు నమ్మొద్దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యే హనుమాన్ షిండే జిల్లా పరిషత్ చైర్మన్ దఫెదర్ శోభ రాజు ఎంపీపీ జ్యోతి దుర్గా రెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కవిత

పట్టణంలో తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రామ్ నగర్ లో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంటియజమాని రాణి ఐదు రోజుల క్రితం కామారెడ్డికి బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆదివారం చుట్టుపక్కల స్థానికులు చూసి రాణి ఫోన్ చేసి దొంగతనం జరిగినట్టు తెలిపారు. దీంతో బాధితురాలు ఇంటికి వచ్చి బీరువా పరిశీలించగా అందులో నుంచి లక్ష ఆరువేల నగదు తులం నర బంగారం 20 తులాల వెండి చోరీ జరిగినట్టు బాధితురాలు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు తెలిపారు.